

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 26 జనవరి 2025

# విద్యార్థులతో పనులు చేయిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెన్షన్

✦ కలెక్టర్ ఆదేశాలతో సంగారెడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేసిన జిల్లా విద్యాధికారి ...



మిగతా 5లో

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని ఏపీహెచ్ బి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో పనులు చేయిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు ముగ్గురిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. లిశుక్రవారం పాఠశాల సమయంలో పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న రాళ్లు ఇతర సామాగ్రిని విద్యార్థుల తో పని చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెంటనే కలెక్టర్ క్రాంతి వల్లూరు స్పందించారు.వెంటనే సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ని ఆదేశించడంతో విచారణ జరిపిన జిల్లా విద్యాధికారి ఇందుకు కారణమైన పాఠశాల కు చెందిన ముగ్గురు ఎస్జీటి ఉ పాధ్యాయులు మంజుల, శారద, నాగమణిలను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సంబంధిత సమస్యపై కార్మిక శాఖ అధికారులతో విచారణకు కలెక్టర్ ఆదేశించారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు





మిగతా 4లో

# దేశ భవిష్యత్తు యువత ,మహిళా ఓటర్ల చేతుల్లోనే

✦ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... దేశ భవిష్యత్తు యువత ,మహిళా ఓటర్ల చేతుల్లోనే ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.సంగారెడ్డి జిల్లా ఐసీసీ ఆడిటోరియంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ( మన ఓటు - మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ ) ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ గా నమోదు చేసుకోవాలని,తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



మిగతా 4లో

# కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని భవానిపురం వెంకటరమణ కాలనీ లో సహ్ గర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించి సంస్థకు అభినందనలు తెలిపారు. భవానిపురం పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు నవనీత జగదీష్, కొల్లూరి మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

## : అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 8లో

## వంద డప్పులకే సిద్దిపేట దద్దరిల్లితే లక్ష డప్పులతో దేశం మారుమోగాలా

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



సిద్దిపేట:మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును లగడపాటి అడ్డుకున్న విధంగా ఎస్సీ వర్గీకరణను వెంకటస్వామి కుటుంబం అడ్డుకుంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.ఉద్యమం పేరుతో పదవులు పొందడం తనకు సమస్య కాదని తన జాతి బిడ్డలు అంతిమ ఫలితం పొందాలనే తన పోరాటమని ఆయన తెలిపారు.దేశ ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణకు సహకరించడం వల్లే సుప్రీం కోర్టులో తీర్పు వర్గీకరణకు అనుకూలంగా వచ్చిందన్నారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణయే లక్ష్యంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు,వేల గొంతుకల కార్యక్రమ సన్నాహక సమావేశం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సిద్దిపేటకు వచ్చిన మంద కృష్ణకు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహం నుండి బీజేఆర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ప్రపంచం వినేలా ఒక లక్ష డప్పులతో వెయ్యి గొంతుకలతో మహత్తరమైన సాంస్కృతిక మహాప్రదర్శన చేస్తున్నామన్నారు.తరతరాలుగా వస్తున్న డప్పు ఉద్యమానికి ఆయుధంలా మారిందని డప్పు చప్పుల్లతో మన స్వరాన్ని ప్రపంచానికి వినిపించాలన్నారు. ఇప్పటికీ ఎస్సీ వర్గీకరణకు మాలలు అడ్డుపడుతున్నారన్నారని మండిపడ్డారు. తన పోరాటమంతా తన జాతి బిడ్డలకు ఫలితం దక్కాలనే తప్ప పదవుల ఆరాటం కాదన్నారు.ఇప్పుడు వర్గీకరణ జరగకుంటే మరెప్పుడూ కాదని మాలలు తప్ప మిగతా 58 కులాలు వర్గీకరణ కోరుకుంటున్నాయాన్నారు.ఎస్సీ వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అందరికంటే ముందు అమలుపరుస్తానని చెప్పి ఇప్పుడు మాట నిలపెట్టుకోవడం లేదన్నారు.దానికి కాంగ్రెస్ పార్టీలోని మాలలే కారణమన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు,వెయ్యి గొంతుకల మహా ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో మాదిగలు, మాదిగ ఉప కులాల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.సిద్దిపేటలో నిర్వహించిన ర్యాలీలో వంద డప్పులతో పాల్గొంటేనే సిద్దిపేట దద్దరిల్లిందని అటువంటిది లక్ష డప్పులతో కార్యక్రమం నిర్వహిస్తే దేశమే దద్దరిల్లి వర్గీకరణ వెంటనే అమలుపరుస్తారని సూచించారు.ఈ కార్యక్రమంలో జువ్వన కనక రాజు,మల్లిగారి యాదగిరి,లింగం పల్లి శ్రీనివాస్,సామ్రాట్ ప్రకాష్,మునరాజ్ కృష్ణ,ముక్కపల్లి రాజు,చుంచు రమేష్, సనవల ప్రసాద్,జెరిపోతుల లక్ష్మణ్, జువన్న ప్రసాద్,రేడియం నరేష్, బయ్యారం యాదగిరి,ప్రసాద్,ఎర్ర మహేందర్,తప్పేట శంకర్,ఎర్రోళ్ల రమేష్, జువ్వన శంకర్,బయ్యారపు ఇస్తారిలు తదితరులు పాల్గొన్నారు.

## అసలైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణలో నాలుగు పథకాల అమలుకు ప్రభుత్వం రెడీ అయింది. జనవరి 26న రిపబ్లిక్ డే పురస్కరించుకొని ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నారు. అయితే ఈ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రస్తుతం గ్రామాలు, పట్టణాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. . అయితే ఈ గ్రామ-సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. అధికారులు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఓ లిస్టు విడుదల చేయగా.. లిస్టులో పేరు లేదంటూ ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. తమకు అన్ని అర్హతలు ఉన్నా.లిస్టులో పేరు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ పథకాలు, గ్రామసభల్లో విడుదల చేస్తున్న లిస్టుపై గ్రామసభ లిస్టులో పేరు వచ్చినంత మాత్రాన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వచ్చినట్లు కాదు. ఆ లిస్టులో ఉన్నది దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మాత్రమేనని తెలుస్తుంది. ఇంకా ఎవరైనా అప్లయ్ చేసుకోని వారుంటే వారు కూడా అప్లయ్ చేసుకుంటారనే ఉద్దేశ్యంతో లిస్టు విడుదల చేసినట్లు తెలుస్తుంది. గ్రామ సభలు పూర్తయిన తర్వాత.. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అన్ని పరిశీలించి. అర్హులను ఎంపిక చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం గ్రామసభల్లో విడుదల చేసిన లిస్టు సెలెక్టడ్ లిస్టు కాదు. అది కేవలం దరఖాస్తు చేసున్నవారి లిస్టు మాత్రమేనని



తెలుస్తుంది.ఎన్ని అప్లికేషన్లు వచ్చినా.. చిట్ట చివరి లబ్ధిదారులకు కూడా పథకాలు ఇవ్వలన్నేది ప్రభుత్వం ఆలోచన. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అధికారులు చెబుతున్నారు. కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్నవారు, కుటుంబాలు వేరు పడిన వారు ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ కార్డులు తీసుకునేందుకు వీలు కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు తొలి విడతలో నిరు పేదలకు ఇస్తామన్నారు. ఇండ్లులేని వారికి ఇండ్లు ఇచ్చి ఆ తర్వాత.. అర్హతలను బట్టి అందరికీ ఇండ్లు మంజూరు చేసే ఆలోచనలు గవర్నమెంట్ ఉన్నట్టు తెలుస్తుంది. నాలుగు పథకాలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని అర్హులైన అందరికీ అన్ని పథకాలు వర్తిస్తాయని అధికారులు నాయకులు తెలియజేస్తున్నారు.

### శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయానికి నాలుగు గుంటల


## భూమి దానం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయానికి నాలుగు గుంటల భూమి దానం చేసిన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సార సునీత అనంతరామ గౌడ్ లను గ్రామ గౌడ సంఘం సభ్యులు శనివారం చింతల్ హైదరాబాద్ లోని అనంతరామా గౌడ్ నివాసంలో దంపతులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సార రామా గౌడ్ మాజీ ఎంపీటీసీలు శంకర్ గౌడ్ ,కిషోర్ గౌడ్ సంఘం సభ్యులు అంజాగౌడ్,రమేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల కాల్చివేత ప్రాంతం పరిశీలించిన పిసిబి టీం





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడలో గత రెండు రోజుల క్రితం రసాయన ఘన వ్యర్థాలకు కాల్చివేత ఘటనకు సంబంధింన స్థానికుల ఫిర్యాదు మేరకు పిసిబి యంత్రాంగం స్పందించింది.శనివారం పిసిబి ఏఈ కుమార్ పాఠక్ ఆదేశాల మేరకు పిసిబి ఏ ఈ ఎస్ అధికారులు రవీందర్ ఘన వ్యర్థాలు కాల్చివేసిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ... ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడితే సదరు పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పక్కనున్న పలు రెడీమిక్స్ పరిశ్రమలు కూడా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. నిర్మానుష్య, బహిరంగ ప్రదేశాల్లో పరిశ్రమల ఘన వ్యర్థాలు కాల్చివేయడం సరైంది కాదని హెచ్చరించారు.ఘటనపై ఉన్నతాధికారులకు నివేదించి తగువిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## క్రీడలు స్నేహ బంధానికి దోహద పడతాయి

### తెల్లాపూర్ సైబర్ వార్డ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ

రామచంద్రపురం మేజర్ న్యూస్ : క్రీడలు స్నేహ బహవాని పెంపొందించుటకు ఎంతగానో ఉపయోగిస్తాయని తెల్లాపూర్ సైబర్ రైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరి రమణ అన్నారు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రేటర్ కమిటీ కాలనీలో నిర్వహించిన క్రీడల పోటీలను శనివారం ఆయన ప్రారంభించాడు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గేటర్ కమిటీ వాసుల మధ్య స్నేహ బంధాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు గత మూడు సంవత్సరాలుగా తెల్లాపూర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించడం



జరుగుతుందని అన్నారు వాలీబాల్ త్రోబాల్ చెస్ క్యారమ్స్ టేబుల్ టెన్నిస్ బ్యాడ్మింటన్ టెన్నిస్ క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు క్రీడాకారులందరూ పట్టుదలతో ఒక ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే విజయాల



సాధ్యపడుతున్నారు పోటీల్లో గెలుపొందిన గెలుపు ఓటములు సహజమన్నారు ఓడిపోయినంత మాత్రాన ఎవరు నిరుత్సాహబడద్దని అన్నారు సూచించారు ఎవరి విజయాలు ఊరికే సాధ్యం కాలేదని దీని వెనుక ఎంతో శ్రమ ఉంటుందని ఆయన అన్నారు వనరులను సమృద్ధంగా సద్వినియోగ చేసుకోవాలని లక్ష్యాలను సేవించాలని అన్నారు క్రీడలు శరీరకద్రోత్తానికి మాత్రమే పనికొస్తాయని పాత మాటలని క్రీడలు క్రీడలను వృత్తిగా ఎంచుకొని రానిస్తున్న వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు క్రీడా కళాకారులు నుంచి ప్రదర్శనను కనబరిచి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆచరించారు ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ అసోసియేషన్ సభ్యులు గ్రేటర్ కమిటీ వాసులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్ గన్ దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ - ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం నాడు పెన్ గన్ దినపత్రిక నూతన క్యాలెండర్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ పెన్ గన్ పత్రిక స్థాపించిన కొద్ది రోజుల్లోనే ప్రఖ్యాతి చెందిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నరసింహులు ఆధ్వర్యంలో ఈ కాలమాణిని చక్కగా రూపొందించడం జరిగిందన్నారు.

ప్రజలకు చక్కటి వాస్తవ నిజాలను నిర్భయంగా, సామాజికపరమైన, న్యాయపరమైన వార్తలను అందిస్తున్నందుకు గాను ఎడిటర్ రాయికోటి నర్సిములును ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షబ్బీర్,పెన్ గన్ రిపోర్టర్ రమేష్, ప్రమోద్, పరమేశ్వర్, తాలెల్మ రాము, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: సిఎం రిలీఫ్ ఫండ్ స్కీం దేశానికే ఆదర్శం అని కౌన్సిలర్ గౌనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలో చేల్లాపూర్ రెండవ వార్డ్ లో శనివారం రోజు ఉదయం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి. వార్డుకు చెందిన బాధితుడు రావూరుకుల మమత అడేపూ శ్రీకాంత్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు ఒగ్గు రాములు రావురుకుల నిఖిల్ చంద్రకళ తదితరులు పాల్గొన్నాను.



## నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం - దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక మున్సిపాలిటీ 17వ వార్డు లో ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న నాలుగు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు రైతుభరోసా ఇందిరమ్మ,ఆత్మీయ భరోసా రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమం ఈ నెల 26 నుండి ప్రారంభిస్తున్న సందర్బంగా గ్రామాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ఆఫీసర్ ఎర్ర నరేష్ 17వ వార్డు ఇన్చార్జి రాజేష్ వీరబత్తిని. ఈ సందర్బంగా రాజేష్ వీరబత్తిని మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయంగా రైతుల సంక్షేమం కొరకై రైతు భరోసా ద్వారా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి 12వేల రూపాయలు అందిస్తామని అదేవిధంగా భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఏడాదికి 12వేల రూపాయలు అదేవిధంగా నిరుపేదల సొంతింటి కల నెరవేర్చందుకు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు 5లక్షల రూపాయలు అందిస్తుందని అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు.

## ఘనంగా డా పెర్యాల రవీందర్ రావు జన్మదిన వేడుకలు



కోహెడ మేజర్ న్యూస్:మండలంలోని వరుకొలు,గొట్లమిట్ట,కోహెడ గ్రామాలలో పెర్యాల రవీందర్రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఏ పదవీ లేకున్నా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ నిరుపేద విద్యార్థులకు సహాయం చేసే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కిమ్స్ విద్యా సంస్థల అధినేత,పి ఆర్ ఆర్ రావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా,పెర్యాల రవీందర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పొన్నాల లక్ష్మణ్,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ అబ్దుల్ ఖదీర్,బిఆరెస్ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ సంధి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు,కొయ్యాడ పర్శరా ములు,ఉప సర్పంచులు లక్ష్మణ్ రావు,యాద అశోక్,మాజీ సర్పంచ్ మంద రాజయ్య,ముంజ సంపత్,బసవరాజు రాకేష్,పెర్యాల సుధాకర్ రావు,బండ వెంకటస్వామి,బబ్బూరు శ్రీనివాస్, పేసరు సుధాకర్,గుర్రాల మైహిపల్ రెడ్డి,పొలవేణి కుమారస్వమి,కాంత రావు,వేముల రమేష్,అవుల మల్లేష్,శంకర్ రావు,రెవోజు శరత్,వెంకటేష్,ఎడ్ల యాదగిరి,పోతు సుదర్శన్,ఎడ్ల యాదగిరి,వేల్పుల జాన్,తలారి నర్సయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు అనేది వజ్రాయుధం

నంగునూర్ మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధామని నంగునూరు తహశీల్దార్ జి. సరిత అన్నారు. రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధాన ఆచార్యులు ఏ గోవర్ధన్ లు అన్నారు, 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నంగునూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ తో కలిసి పాల్గొని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి వివేకానంద విగ్రహం వరకు విధ్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జనవరి 1వరకు 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు అనేది ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మీకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు, అదేవిధంగా రాజగోపాల్



పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రధాన ఆచార్యులు ఏ గోవర్ధన్ అధ్యాపకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, జయసూర్య, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి - ఏవో సతీష్

కోహెడ మేజర్ న్యూస్ నూతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న నూతన పట్టదారులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏవో సతీష్ శనివారం కోరారు. జనవరి 01, 2025 లోపు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు అర్హులుగా పేర్కొన్నారు. అర్హులైన రైతులకు పొట్ట పాస్ పుస్తకం బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డులో నకలతో దరఖాస్తులను అందజేయాలని కోరారు.

## చిన్నారులను పరామర్శించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో స్లాబ్ అధ్యక్షులు ఓడిపోవడంతో జరిగిన ప్రమాదంలో గాయపడిన చిన్నారులను శనివారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ పరామర్శించారు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు మారుతి అనుముల తుకారం నర్సింలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కొమురవెల్లి మేజర్ న్యూస్ : కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన ఏర్పుల పరుశరాములు వ్యవసాయ కూలిపనికి పోయి శనివారం రోజున ప్రమాదవశాత్తు మృతి చెందాడు . మృతుని కుటుంబం నిరుపేద కుటుంబమని తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆ కుటుంబానికి 5000 రూపాయల నగదు , 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాసులాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్,ఎరుపుల యాదయ్య,ఐనాపూర్ మాజీ సర్పంచ్ దండు నర్సింలు, దండు రవికుమార్,రాములు,మల్లేశం,యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఓటరు దినోత్సవ ర్యాలీ



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్: జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లో తాసిల్దార్ గ్రేసీ బాయ్. రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో కలిసి పట్టణ పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు.. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తాసిల్దార్ గ్రేసీ బాయ్ సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రమేష్ .. శ్రీకాంత్.. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది.. పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువత ,మహిళా ఓటర్ల చేతుల్లోనే

## ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు.18-21 సంవత్సరాల యువత 4 శాతం ఓటర్లుగా నమోదై ఉండాలని జనాభా లెక్కలు చెబుతున్నాయని అన్నారు .భారత ఎన్నికలసంఘం , జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని 25 జనవరి 2011 లో జరుపుకోవడం ప్రారంభించి నేటికీ 15 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు.పార్లమెంట్ ,శాసనసభ ,శాసన మండలి ఎన్నికలలో మీకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని అన్నారు . పాలసీ మేకింగ్లో మీ వంతు పాత్ర ఉండాలంటే , ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కొత్త ఓటర్ నమోదుకు మీ పరిధి లోని బూత్ లెవెల్ అధికారి/తహసీల్దార్ కార్యాలయము, ఎన్నికలసంఘం ఆన్లైన్ పోర్టల్ లలో ఫారం 6 ద్వారా నమోదుచేసుకోవచ్చునని తెలిపారు.అనంతరం ఉద్యోగులు ,విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు .జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 పురస్కరించుకొని వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన సీనియర్ సిటిజన్లను సన్మానించారు .నూతనంగా ఓటర్లుగా నమోదుచేసుకున్నవారికి ఓటర్ గుర్తింపు కార్డులను కలెక్టర్ అందించారు . అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి ఐ బి నుండి జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు . ఆయన మాట్లాడుతూ యువతను తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రేరేపించారు. రాజ్యాంగబద్ధంగా భారత ఎన్నికల సంఘం ఏర్పడిందని అన్నారు. తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , పిడి డీఆర్డీఏ జ్యోతి , డి ఏ ఓ శివ ప్రసాద , జియం డి ఐ సి తుల్జానాయక్ , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , ఏవో పరమేష్ , ఎన్నికల విభాగ సూపరెంటెండెంట్ ఆంథోనీ , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటు హక్కు ఎంతో విలువైనది : తాసిల్దార్ ఆంజనేయులు, ఎస్సై రంజిత్ రెడ్డి

కౌడిపల్లి మేజర్ న్యూస్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని కౌడిపల్లి మండల తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శనివారం నాడు 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ స్థానిక బస్టాండ్ వద్దకు నిర్వహించారు. ఫ్లకార్డులు చేత పట్టుకొని విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ ఆవంఇలో మానవహారం నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు . ఈ సందర్భంగా తాసిల్దార్ ఆంజనేయులు, ఎస్సై రంజిత్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఓటు ద్వారా అవినీతి లేని పాలనను నిర్మించుకోవచ్చు అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుండే ఓటు , ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవాల్సిన ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య ,డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ జహీర్, ఆర్ ఐ శ్రీహరి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ ఓటరు దినోత్సవాన్ని ర్యాలీలో ఎమ్మార్వో విజయలక్ష్మి - ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రతిజ్ఞ చేశారు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఎమ్మార్వో విజయలక్ష్మి ఆధ్వర్యంలో తూప్రాన్ పట్టణంలోని విద్యార్థులు బ్యాండ్ మేళాలతోని విద్యార్థులు ఎమ్మార్వో కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రతిజ్ఞ చేశారు, జాతీయ ఓటరు దినోత్సవాన్ని విద్యార్థులతోని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు విద్యార్థులతోని ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, ఎంఈఓ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ప్రియాంక, స్పందన, రెవెన్యూ సిబ్బంది పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిజ్ఞ నిర్వహించారు, మాసాయిపేట మండలంలోని ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ర్యాలీలో ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి పలి వీధులలో విద్యార్థులతోని తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రంలోని విద్యార్థులతోని ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ పట్టణంలో బడిబాట భాగంగా పిల్లల సర్వే



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని శనివారం విద్యశాఖ ఆదేశాల మేరకు బండి బయట పిల్లల సర్వే నిర్వహించారు, సర్వేలో బడి బయట పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పి పిల్లలను పాఠశాలకు పంపకపోతే చెడు అలవాటులు నేర్చుకుంటారని తూప్రాన్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఈ సర్వే కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీలు కన్యాలాల్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల పట్టణంలో సంవిధానం గౌరవ అభియాన్ కార్యక్రమం



చేర్యాల :చేర్యాల పట్టణంలోని స్థానిక కళాశాలలో చేర్యాల మండల మరియు పట్టణ అధ్యక్షుల వడ్లకొండ సంజీవులు గౌడ్, మన్నె సత్య వర్ధన్ గార్ల ఆధ్వర్యంలో సంవిధానం గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ గారి సేవలు గూర్చి మరియు రాజ్యాంగం పట్ల అవగాహన సదస్సు విద్యార్థులతో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బురుగు సురేష్ గౌడ్ .బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమా సురేష్ రెడ్డి .జనగామ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ నర మహేందర్ రెడ్డి. సీనియర్ నాయకులు రామదాసు. ముచ్చంతల సిద్ధారెడ్డి .బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు. షాదుల్లా .కిషన్ మోర్చా అధ్యక్షులు నిమ్మ మహేందర్ రెడ్డి . లక్ష్మీపతి .బీజేవైఎం జిల్లా కార్యదర్శి పొన్నబోయిన అనిల్ .బీజేవైఎం పట్టణ అధ్యక్షులు వినయ్ .గోపాల్ రెడ్డి. రవీందర్ రెడ్డి మనీష్ .సత్యనారాయణ వెంకటేశం. మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి…76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగం, తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి ప్రశంషా పత్రాలు అందచేయుట తరువాత ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలని ఆయన సూచించారు. మినిట్ టూ మినిట్ కార్యక్రమం సజావుగా జరిగేలా అనౌన్స్ మెంట్ చేయాలని చెప్పారు. అథితులకు ఏర్పాటు చేయు సీటింగ్ లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కుకునూరుపల్లి.మేజర్ న్యూస్ : మద్యానికి అలవాటు పడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కుకునూరు పల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బసంత్ నాహక్ 30 సం. నాలుగు నెలల క్రితం భార్యతో కలిసి బొప్పాయిపల్లి శివా రులోని జానకి పౌల్ట్రీ ఫామ్ లో బతుకుదెరువు కోసం వచ్చారు. అప్పటినుండి మద్యానికి అలవాటు పడి ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఉండడంతో భార్యకు తనకి పలుమార్లు గొడవ జరగగా శుక్రవారం నాడు మరోసారి బసంత్ మద్యం తాగి రావడంతో భార్య గట్టిగా మందలించడంతో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన భార్య మరియు ఇతరులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా రాత్రి చికిత్స పొందుతూ మరణించాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కుకునూరుపల్లి ఎస్ఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

## : అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా తాసిల్దార్లను అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదు-పాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు



వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరేలా చూడాలన్నారు.టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని తాసిల్దార్ గ్రౌండ్ లో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రోజున నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సభ



ప్రాంగణాన్ని శనివారం అధికారులతో కలిసి పరిశీలించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల.సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఎంఈఓ మన్మధ కిషోర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేటు నాయకులు రమేష్ చౌహన్ వినోద్ పాటిల్ తాజా మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ తాజా మాజీ ఎంపీటీసీ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధారెడ్డి శ్రీకాంత్ మాజీ ఎంపిటిసి పండరినాథ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కొమురవెల్లి మేజర్ న్యూస్ : కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన ఏర్పుల పరుశరాములు వ్యవసాయ కూలిపనికి పోయి శనివారం రోజున ప్రమాదవశాత్తు మృతి చెందాడు . మృతుని కుటుంబం నిరుపేద కుటుంబమని తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆ కుటుంబానికి 5000 రూపాయల నగదు , 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాసులాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్,ఎరుపుల యాదయ్య,ఐనాపూర్ మాజీ సర్పంచ్ దండు నర్సింలు, దండు రవికుమార్,రాములు,మల్లేశం,యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తిమంతమైనది - తహసిల్దార్ కె సురేఖ

కోహెడ మేజర్ న్యూస్:ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం.బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని తహసిల్దార్ కె సురేఖ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలి వద్ద ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఓటు ప్రజాస్వామ్యానికి పునాది.దేశ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే సాధనం.ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం (ఆర్టికల్ 326) మనకు కల్పించినదీ ఓటు హక్కు.ఓటు ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు విలువ తెలియజేసి,వారి హక్కును సద్వినియోగ పరచుకోవడానికి అవగాహన కల్పించేందుకు 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం.మన దేశం గణతంత్ర దేశంగా మారడానికి ఒక్కరోజు ముందు అంటే 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటయ్యింది.పార్లమెంటు,అసెంబ్లీ,ప్రెసి డెంట్,వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలను కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది.మున్సిపాలిటీ,జిల్లా పరిషత్,గ్రామ పంచాయితీ వంటి స్థానిక సంస్థల ఎన్నిక లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది.ఈ కనీస అవగాహనతో ఓటరు తన ఓటును సద్వినియోగం



చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ బోయిన నిర్మల జయరాజ్,మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య,ఎంపీడీవో కృష్ణయ్య,డిప్యూటీ తహసిల్దార్ దేవేంద్ర,ఎంపీఓ శోభ,ఆర్ఐ సురేందర్,శెట్టి సుధాకర్,వేల్పుల వెంకటస్వామి,బందెల బాలకిషన్,ఏఎంసి డైరెక్టర్లు గాదాసు రాజు,దూలం శ్రీను,మంద శ్రీనాథ్,బైరి సుధాకర్ తాజా మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్స్,పిల్లలు తదితరులు పాల్గొన్నారు



## విజయ దుందుభి మోగించిన రాజగోపాల పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు




మేజర్ న్యూస్,నంగునూర్: ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడోత్సవాలలో నంగునూరు మండలం రాజగోపాల పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 66 మంది విద్యార్థులు పలు క్రీడాంశాలలో పాల్గొని విజయ దుందుభి మోగించినారు. గజ్వేల్ లోని ఆదర్శ ఆశ్రమ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహించిన సంగతి తెలిసిందే.కళాశాలలో వ్యక్తిగత ఛాంపియన్ గా బి. అక్షిత నిలవడమే కాకుండా, బాలికల విభాగంలో ఖో ఖో, టేబుల్ టెన్నిస్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, 4ఐ400 మీటర్ల రిలే పరుగు పందెంలో మొదటి స్థానాన్ని, బ్యాడ్మింటన్, హై జంప్, 100, 200 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానాన్ని, 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అలాగే బాలుర విభాగంలో కబడ్డీ, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, షాట్ ఫుట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ లో ప్రథమ స్థానాన్ని, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హై జంప్, 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో రెండవ స్థానాన్ని, చెస్, 100 మీటర్ల పరుగు, డిస్కస్ త్రో లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ కళాశాల చరిత్రలో అత్యధిక పతకాలు సాధించడమే కాకుండా హైదరాబాద్ లోని రామంతపూర్ లో ఫిబ్రవరి నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన 16 మంది విద్యార్థినులను,13 మంది విద్యార్థులను ఆ కళాశాల ప్రధాన ఆచార్యులు ఏ. గోవర్ధన్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని రాబోయే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో ప్రదర్శించాలని ఆకాంక్షిచారు. అలాగే ఆ కళాశాల ఇంచార్జి వ్యాయమ అధ్యాపకుడు పాతూరి శ్రీనివాస్ రెడ్డిని, సహాయకుడు శ్రవణ్ కుమార్ లను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు బి. అభినవ్, వై. రాజు, సయ్యద్ షెహబాజ్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలని శుభాకంక్షాలు తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రాలలో ఈ.సీ.సీ.ఈ.డే కార్యక్రమం



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని రేబర్తి,లద్నూర్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి టీచర్లు ఈసీసీ ఈ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలలో చిన్నపిల్లలు ఆటలు పాటలు కృత్యాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లద్నూర్ ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్ రేబర్తి బీడీ కాలనీ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ఫర్జానా రేపటి పంచాయితీ కార్యదర్శి మాధవ్ జాదవ్, అంగన్వాడి టీచర్లు పాకాల అనురాధ, ఎలిజబెత్, మంజుల, విజయ, రిలయన్స్ ఫౌండేషన్ సిఆర్పి భార్గవి, ఆయాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జాకు స్కెచ్

**పారిశ్రామికవాడలో ప్రభుత్వ భూమి 4 ఎకరాల 10 గుంటలు ఏమైంది? - ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి**

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలో దర్గాగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయనీ స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పులగుర్ల లక్ష్మారెడ్డి అన్నారు.పారిశ్రామిక వాడలో అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మించి దర్గాగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంత తతంగం జరుగుతున్న అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వ భూమి స్థానిక సర్వే నెంబర్ 175 లో నాలుగు ఎకరాల 10 గుంటలు భూమి కబ్జాకు గురైందని ఆయన ఆరోపించారు.ఈ వ్యవహారంలో నిర్వాహకులు ఓ చిన్న గదిని ఏర్పాటు చేసి ఇదే అదునుగా భావించి దాదాపు నాలుగు ఎకరాల 10 గుంటల భూమిని ఆక్రమించేందుకు స్కెచ్ వేశారని అన్నారు. ఇప్పటికే గది నిర్మాణం పేరిట ఇంటి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్ పూర్తి చేయడమే కాకుండా అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించి అందులో గోదాం ఏర్పాటు చేశారని, దర్గాగా మున్సిపల్ ఆదాయానికి సదరు నిర్వాహకులు గత ఐదేళ్లుగా తక్కువ మొత్తంలో ఆస్తిపన్ను చెల్లిస్తూ బురిడీ కొట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిద్రమత్తును వీడి ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జాల నుంచి కాపాడిన భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. కాగా ఈ వ్యవహారంలో బాధ్యులైన వారిపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


View Assessment Details

i) Property Tax Details

PTIN NO : 1242103571
Name : MS MOHAMMED HUSSAIN (S/O (or) D/O (or) W/O) - MOHAMMED GOUSE
Door Number : 16-89/1 Locality : Bollaram
ULB : Bollaram Municipality Usage Type : Non-Residential

ii) Property Tax Due as on - 24/01/2025

| Select | Tax Details | Demand Year | Tax Amount | Interest | Total | Payment Status |
|---|---|---|---|---|---|---|
| ☑ | Current Tax | 2024-2025-1 | 1828 | 259 | 2087 | Due |
| ☑ | Current Tax | 2024-2025-2 | 1828 | 37 | 1865 | Due |
| | | | | Total(₹ Rs) | 3952 | |

Selected Payment Period From 2024-2025-1 To 2024-2025-2 (FY) For the Amount : 3952/-

iii) Property Tax Amount to be Pay

Adjustment Amount from Previous Years(₹) Tax Shown below is after : 0






## సమిష్టి కృషితో ఆదర్శ మున్సిపాలిటీగా అమీన్పూర్



అమీన్ పూర్ ,మేజర్ న్యూస్ : మున్సిపల్ పాలకవర్గం నిరంతర కృషి.. ప్రజల భాగస్వామ్యంతో అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**- పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకం కావాలి**

**- అమీన్పూర్ పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న అమీన్పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ శరవేగంగా విస్తరించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని తెలిపారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు.. మున్సిపల్ పరిధిలో 80% పైగా అభివృద్ధి చేశామని పాలకవర్గ సభ్యులు తెలియజేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదవులు ఉన్న లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమయం వచ్చినప్పుడు ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రన్నింగ్ పోటికి ఎంపికైన ఉపాధ్యాయుడు



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: జాతీయ స్థాయి రన్నింగ్ పోటీకి ఎంపికైన రామక్కపేట ఉపాధ్యాయుడు నర్సింలు దుబ్బాక మండలం రామక్కపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటి టీచర్ గా పని చేస్తున్న ఎ. నర్సింలు 21-01-2025 తేదీన హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ రన్నింగ్ లో 400 మీటర్ల దూరాన్ని 1 నిమిషం 16 సెకన్లలో పూర్తి చేసి జాతీయ స్థాయి రన్నింగ్ పోటీకి ఎంపికయ్యారు. ఎ. నర్సింలు 2008 డిఎస్సి ద్వారా నంగునూర్ మండలం పాలమాకుల పాఠశాలలో నియామకం అయ్యారు. రన్నింగ్ లో తనదైన ప్రతిభ చాటుతూ భారతదేశంలో ప్రతిష్టాత్మక ముంబై మారథాన్ లో పాల్గొన్నారు. జాతీయ స్థాయి రన్నింగ్ పోటీకి ఎంపికైన ఉపాధ్యాయుడు ఎ. నర్సింలును దుబ్బాక ఎంఇఓ ప్రభుదాస్,చీకోడ్ కాంప్లెక్స్ హెచ్ ఎం జానకీరాం రామక్కపేట హరిజనవాడ ఎంపిపిఎస్ హెచ్ ఎం జే. సత్యనారాయణ లు అభినందించారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నమూనా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి,ప్రేసైడింగ్ ఆఫీసర్,పోలింగ్ తదితర సిబ్బందిగా విద్యార్థినీ విద్యార్థులను నియమించారు.నమూనా ఓటింగ్ పత్రాలు రూపొందించి మిగతా విద్యార్థులు ఓటింగ్ వేశారు.విద్యార్థులకు ఎన్నికల నియమావళి పట్ల ఉండాల్సిన అవగాహనను కల్పించారు.విద్యార్థులు పోలీస్ దుస్తుల్లో ఆకట్టుకున్నారు.విద్యార్థులచే మెడికల్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆశోద శైలజ కరస్పాండెంట్ డా॥ఆశోద అంజయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కొమురెల్లి మల్లన్న లాష్కర్ వారం నేడే

సూర్య మేజర్ న్యూస్ : నేడు కొమురవెల్లి మల్లన్న రెండవ వారం దీన్నే లష్కర్ వారం అంటారు.దాదాపు 12 వారాల పాటు అంటే సంక్రాంతి మొదలుకొని ఉగాది ముందు వచ్చే ఆదివారం వరకు స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి . ఈ జాతర సమయంలో ప్రతి ఆదివారం కొమురవెల్లికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. అటు హైదరాబాద్ సికింద్రాబాద్ పట్నం నుంచి.. ఇటు పల్లెటూర్ల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి పట్నం వేసి బోనాలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు.మల్లన్న స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటివారం (పట్నవారం) ను ముగించుకొని నేడు రెండవ వారం దీన్నే లాష్కర్ వారముకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొనున్నారు.ఈ ఆదివారం(నేడు) లష్కర్ వారానికి సికింద్రాబాద్ భక్తులతోపాటు కరీంనగర్, మెదక్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. కొమురవెల్లి మల్లన్న ఆలయం హైదరాబాద్ నుంచి 85 కిలోమీటర్లు, వరంగల్ నుండి 110 కిలో మీటర్లు, కరీనంగర్ నుంచి 80 కిలో మీటర్లు, సిద్ధిపేట నుండి 24 కిలోమీటర్లు, జనగామ నుంచి 45 కిలోమీటర్ల దూరంలో ఉంది. హైదరాబాద్, మెదక్, వరంగల్, జనగామ, కరీనంగర్, సిద్ధిపేట తదితర ప్రాంతాల నుంచి కొమురవెల్లి మల్లన్న జాతరకు వచ్చే భక్తులకు బస్సులు అందుబాటులో ఉంటాయి. అటు కరీంనగర్ వైపు నుంచి గానీ, ఇటు హైదరాబాద్ నుంచి బస్సుల్లో వచ్చేవారు తి వ్మా రె డ్డి వ ల్లి కమాన్ వద్ద దిగాల్సి ఉంటుంది. అక్కడి నుంచి కొమురవెల్లి ఆలయానికి ఆటోలు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. సొంత, ప్రైవేట్ వాహనాల్లో వచ్చేవారు కూడా ఇదే రూట్లో కొమురవెల్లి ఆలయానికి చేరుకోవచ్చు.



# 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా దర్బార్



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవం-ణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ నిర్వహించారు. 1 - 4- 2023 నుండి 31 - 3 - 2024 వరకు 3 కోట్ల 84 లక్షల 89 వేల 472 రూపాయల ( వే జి ) లేబర్ పేమెంట్ మండలంలోని అన్ని గ్రామాల సోషల్ ఆడిట్ ను ఆడిట్ అధికారుల బృందం నిర్వహించారు. 30 వేల 900 రూపాయలు తనిఖీలో రికవరీ చేశారు సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులపై అవకతవకాలు జరగకుండా ప్రతి గ్రామంలో గ్రామ సభల ద్వారా సామాజిక తనిఖీ నిర్వహించి గ్రామాలు పూర్తయిన తర్వాత మండలంలో ఆడిట్ బృందం వారు. గ్రామాల వారిగా ఉపాధి హామీ సిబ్బంది గ్రామ కార్యదర్శుల సమక్షంలో జరిగిన పనుల గురించి ప్రజాదర్బార్లో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ బాలరాజ్. జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వరరావు. అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ పూజ. ప్లాంటేషన్ మేనేజర్ మనీ కుమార్. ఎంపీడీవో శ్రీనివాస్. ఎస్ ఆర్ పి కవిత. ఏపీవో వీరప్ప. కార్యదర్శులు. ఉపాధి హామీ సిబ్బంది. పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంభుని జాతర ఉత్సవాలు

కొండపాక, మేజర్ న్యూస్: ఆరోగ్య ప్రదాతగా విరాజుల్లుతూ భక్తుల కొంగుబంగారమై విలాసిల్లుతున్న దుద్దెడ శంబుదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజైన శనివారం అత్యంత కనుల పండుగగా జరిగాయి. ఉదయము స్వయంభునికి ఏకాదశ రుద్రవారా అభిషేకము, నిర్వహించినానంతరము అన్నాభిషేకం చేశారు. అనంతరం వేద బ్రాహ్మణుల మంత్రాచారాల మధ్య లక్ష్మీ గణపతి హెూమము, సుదర్శన హెూమం, రుద్రాహవనము నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నర్ర సవితా రాఘవరెడ్డి దంపతులు పూజా క్రతువులు నిర్వహించారు. ఆలయంలోని శంభూదేవునికి, భవాని మాతకు ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అంతకుముందు పంచామృత పలరస అభిషేకం చేపట్టారు. రాత్రి ఉత్సవ మూర్తులను రథంపై చేర్చి దిష్టి కుటుంబాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులతో కూడిన రథాన్ని ఆలయ ప్రదక్షిణం గావించారు . కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, నర్ర దేశాయిరెడ్డి, మంచాల చిన్న శ్రీనివాస్, నూనె కుమార్ యాదవ్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్,



మంచాల కృష్ణమూర్తి, గోనె శ్రీనివాస్,అమిరిశెట్టి వెంకటేశం, పెద్ది నరసయ్య, నాయకులు కాట రమేష్, పంజాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల 5 వ తరగతిలో

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాయికోడ్ మండల పరిధిలోని అల్లపూర్ గ్రామ శివారులో బాలికల తెలంగాణ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం సేకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దత్తరాన్ని ఓ ప్రకటనలో తెలిపారు అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1 లోపు ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని చేసుకోవాలన్నారు ఐదవ తరగతిలో తరగతితో పాటు ఆరు ,ఏడు ,ఎనిమిది ,తొమ్మిదో తరగతిలో మిగిలి ఉన్న సీట్లను కూడా దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కులము ఆదాయము ఆధార్ కార్డు నెంబర్ ఫోటో బర్త్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటకు వరకు ఉంటుందని తెలిపారు.

# కొల్చారంలో జాతీయ ఓటర్ దినోత్సవం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం హెడ్ క్వార్టర్ లో మండల అధికారులు తోపాటు కాలేజీ విద్యార్థులు స్కూల్ విద్యార్థులతో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీ భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన పౌర్లకు వయోజన ఓటు హక్కు కల్పిస్తారు కుల మత ధనిక పేద లింగ భేదం లేకుండా అక్షరాక్షులకు నిరక్షరాక్షలకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు మన రాజ్యాంగం కల్పిస్తుంది. దేశంలోనే విప్లవాత్మక చారిత్మక హక్కులు కల్పించింది అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మన దేశం ఓటు హక్కును కల్పించింది 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు తీసుకొని ఓటును సరియైన సమయంలో సరైన వ్యక్తులకు వేసే



ఓటు ఒక ఆయుధం శనివారం రోజున ఓటర్ డే నిర్వహించారు కొల్చారం మండల కేంద్రం నుంచి కొల్చారం గ్రామ పంచాయతీ ప్రాంగణం వరకు ర్యాలీగా వెళ్లి ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేసి ఓటు హక్కు పై అవగాహన కల్పించిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం ఎమ్మార్వో గఫర్ మియా డి టి నాగవర్ధన్ గిర్దవరి ప్రభాకర్ కొల్చారం ఎస్ఐ వాణి కొల్చారం గవర్నమెంట్ కాలేజ్ మరియు స్కూల్ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభలకు తరలి వెళ్లిన నాయకులు



మద్దూర్/మేజర్ న్యూస్ : సంగారెడ్డి లో జరిగే సిపిఎం మహాసభలకు మద్దూరు మండల కేంద్రంతోపాటు గ్రామాల నుండి సిపిఎం నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేసేందుకు మండల కేంద్రంతోపాటు గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి షఫీ, మండల కమిటీ సభ్యులు బెజాడి మల్లారెడ్డి, సుంకోజ్ ప్రశాంత్, నరదాసు కనకయ్య, అల్ల రమేష్, యాదగిరి, రాజు, మల్లేశం, బిక్షపతి, మధు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మండలాల్లో ఓటరు దినోత్సవం పై ర్యాలీలు




జిన్నారం మేజర్ న్యూస్:ఉమ్మడి జిన్నారం, గుమ్మడిదల మండలాలతో పాటు బొల్లారం మున్సిపాలిటీలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం అధికారులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిన్నారం గ్రామంలో తాసిల్దార్ బిక్షపతి ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు పాఠశాల విద్యార్థులు గ్రామంలో ఓటరు దినోత్సవ చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, తాసిల్దార్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. గుమ్మడిదలలో...మండల కేంద్రమైన గుమ్మడిదలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీని అధికారులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసిల్దార్ గంగాభవాని ఎంపీడీవో ఉమాదేవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.బొల్లారం మున్సిపాలిటీలో....బొల్లారం మున్సిపాలిటీలో జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీని కమిషనర్ మంగతాయారు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వీధుల్లో ఓటరు దినోత్సవం పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, ఆర్ వో నర్సింలు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

## : అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్



అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను బాగస్వామ్యం చేయాలన్నారు . ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో గల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ హుండీని శనివారం దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ పర్యవేక్షకురాలు పి విజయలక్ష్మి, ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం, ధర్మకర్త మండలి, అర్చకులు శివప్ప, పోలీస్ శాఖ గ్రామస్తుల సమక్షంలో ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ ఆలయ ఉండి లెక్కింపు కార్యక్రమం రెవెన్యూ వివిధ శాఖల అధికారుల సమక్షంలో నిర్వహించాల్సి ఉండగా ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమానికి గత సంవత్సరం ఈ సంవత్సరం రెవెన్యూ శాఖ అధికారులు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహించడమేంటని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. ఈ హుండీ ద్వారా 2024 మార్చ్ నెల నుండి 2025 జనవరి నెల వరకు 313 రోజులకు గాను 1,50,418 రూపాయలు, కొబ్బరికాయల వేలం ద్వారా 36,500, ప్రసాదాల వేలం ద్వారా 4732 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఇట్టి ఆదాయాన్ని దేవస్థానం అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుందని దీనిని ఎస్బిఐ దూల్మిట్ట బ్రాంచ్ బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఆలయ ఈవో విశ్వనాథ్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం, డైరెక్టర్లు ఇమ్మడి శోభా పురుషోత్తం రెడ్డి, మల్లేశం, బ్రహ్మచారి, సత్తయ్య, సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు కోల సాయిలు, ఆలయ మాజీ చైర్మన్ నల్లగొప్పుల రాములు గౌడ్, కానిస్టేబుల్ అనిల్ అశోక్ గ్రామస్తులు అర్చకులు భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## దావోస్ పెట్టుబడులపై బిజెపి,బిఆర్ఎస్ లు చర్చకు సిద్ధమా : కాంగ్రెస్ ఎస్సీ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి

సిద్దిపేట:మేజర్ న్యూస్: దావోస్ పెట్టుబడులపై బిజెపి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చర్చకు సిద్ధమేనా అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కలీమోద్దీన్ లతో కలిసి బొమ్మల యాదగిరి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ తీసుకురాని పెట్టుబడులు ఒకే సంవత్సరంలో తీసుకువచ్చిన ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వందే నని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకుపోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఒక లక్ష డెబ్బై ఎనిమిది వేల వేలకోట్ల రూపాయల పెట్టుబడులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తీసుకురావడం బిఆర్ఎస్,బిజెపి నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు.అలాగే రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులతో 50 నుండి 70 వేల ఉద్యోగాలు అదనంగా రానున్నాయని అన్నారు.కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపించబడిందని విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కూడా తెలంగాణ ప్రజల భవిష్యత్తును దృష్టిలో



పెట్టుకుంటుందని కెసిఆర్ పదేళ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే తెచ్చారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ పాలనలో తెలంగాణకు చేసింది ఏమి లేదని తెలంగాణ ప్రజలను మాయమాటలతో మోసం చేశారని ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితులు లేవని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వహాబ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొమ్మల ప్రవీణ్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి జనార్దన్ రెడ్డి,సాదుల, సాయి ప్రతాప్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి,యన్ ఎస్ యూ ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చోట అజ్మత్, రమేష్,గొలుసుల రాజు,వంశీ,జునేద్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా ప్రకటన

పుల్కల్ మేజర్ న్యూస్బీ మండల పరిధిలో కస్తూర్బా పాఠశాలలో ఒక వంట మనిషి ఉద్యోగం ఖాళీగా ఉంది కావున అనుభవం మరియు అర్హత గల మహిళలు 26- 1 -2025 ఆదివారం వరకు దరఖాస్తులు చేసుకోగలరు అర్హత గల మహిళలు కస్తూర్బా ( ఎస్ ఓ) కు సంప్రదించగలరు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న... ఎస్పి

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ పట్టణ పరిధిలోని బాలాజీ ఫంక్షన్




హాల్లో విద్యార్థులకు సైబర్ -క్రైమ్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ రూపేష్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సైబర్ కేటుగాల నుండి ఎందరో అమాయకులు సైబర్ కేటుగాళ్ల వలలో పడి -కోట్ల రూపాయలు పోగొట్టుకున్న- సందర్భాలు ఉన్నాయి అలాంటి కేటుగాలపై జాగ్రత్తగా ఉండాలి అని శనివారం నాడు -జిల్లా ఎస్పీ రూపేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సైబర్ ు యు-వతను -టార్గెట్ చేస్తూ అపరిచిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ చేసి డబ్బులు వేస్తామంటూ నమ్మబలికి డబ్బులు దండుకుంటున్నారు. జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాల నుండి -రక్షణ పొందండి అని ఆయన తెలిపారు. సైబర్ క్రైమ్ మాదకద్రవ్యాల నిర్మూలన మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్ రెడ్డి ,సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి వేణుగోపాల్ రెడ్డి ,అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలునాయక్ ,వివిధ సంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అమీన్పూర్ పట్టణ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

### -దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనకు తరలిన గూడెం నాయకులు

బెజ్జంకి,సూర్యన్యూస్: ఎస్సీ వర్గీకరణతోనే ఉప కులాలకు న్యాయం



జరుగుతుందని ఎమ్మార్పీఎస్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మంకాలి బాబు అన్నారు.శనివారం మండల పరిధిలోని గూడెం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.సభ విజయవంతానికి శుభసూచికగా గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న మున్సిపల్ పాలక వర్గం

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: వసతులమెరుగు ప్రగతిలో పురోగతి సాధించమని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భుంరెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపల్ అవిర్భావం నుంచి మొదటి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఐదు సంవత్సరకాలంగా ప్రజలకు పనిచేసే అవకాశం దక్కినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు సేవ అదృష్టం దక్కడం నా జీవితంలో మరచి పోలేనిదన్నారు.అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామన్నారు. వంద పడకల ఆసుపత్రిని ఇల్లు లేని పేదలకు వెయ్యి మందికి డబుల్ బెడ్ రూంలు ఇచ్చిమన్నారు.4.5కోట్లతో మోడల్ బస్టాండ్ 1.70కోట్లతో స్మృతి వనం పట్టణములో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించడం తో చాలామందికి ఉపాధి అవకాశాలు మున్సిపల్ కు ఆదాయం వచ్చిందన్నారు. అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించమాన్నారు. వార్డులలో సి సి రోడ్లు డ్రైనేజీలు జిమ్ము లతో పాటు వివిధరకాల అభివృద్ధి కార్యక్రమలను ఏర్పాటు చేయడం జరిగింది. రెవెన్యూ డివిజన్ రింగ్ రోడ్డు మంజూరు కాకపోవడంతో కౌన్సిలర్లు తీవ్ర నిరాశాతో ఉందన్నారు. గత ప్రభుత్వం లో మంజూరైన 10 కోట్లు నిధులు ఈ ప్రభుత్వం నిలిపివేయడం తో అభివృద్ధి కుంటు పడిందన్నారు. పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో హామీలు నేరవెర్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

